నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18 వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,27 డిసెంబర్ 2024

శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా వేట సాగించాలి

- అతిక్రమిస్తే కఠిన చర్యలు - డీఎస్పీ గోవిందరావు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ఆత్రేయపురం మండలం బొబ్బర్లంక-ధవళేశ్వరం సరిహద్దుల్లో కాటన్ బ్యారేజి వద్ద మత్స్యకారులు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చేపలు, రొయ్యల సీడ్ వేట సాగించాలని కొత్తపేట డీఎస్పీ వై.గోవిందరావు సూచించారు కోనసీమ జిల్లా ఎస్పీ బి.వి.కృష్ణారావు ఆదేశాల మేరకు గోవిందరావు అధ్యక్షతన గురువారం కొత్తపేట డీఎస్పీ కార్యాలయంలో బొబ్బర్లంక, ధవలేశ్వరం గ్రామాలకు చెందిన ఫిషర్ మేన్ సొసైటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరు వర్గాల వారితో పోలీసులు చర్చించారు. రొయ్యల సీడ్ వేట కోసం ఘర్షణలు పడకుండా ఎవరి పరిధిలో వారు వేట సాగించాలని సూచించారు ఏదైనా సమస్య ఉన్నట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వివాదాలు గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ వివాద పరిష్కారం కోసం తదుపరి సమావేశంలో చేపల వేట, రొయ్యలు వేటకు సంబంధించి సూచనలు ఇస్తామని అప్పటివరకు శాంతియుతంగా వేట సాగించాలని సూచించారు ఎవరైనా నిబంధనలను అతిక్రమించి ప్రవర్తించినట్లయితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రావులపాలెం రూరల్ సిఐ, సి.హెచ్.విద్యాసాగర్ ఎస్సై ఎస్.రాము తహశీల్దార్ రాజేశ్వరరావు ఫిషరీస్ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శిరీషదేవిపై ఎమ్మెల్సీ అనంతబాబు అనుచిత వ్యాఖ్యలు సరికాదు

- ఎమ్మెల్యేకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూడలేకనే వ్యాఖ్యలు
- ఎమ్మెల్సీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఎటపాక తెలుగు తమ్ముళు

ఎటపాక, మేజర్ న్యూస్ : రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూడలేక, ఓర్వలేకనే వైకాపా ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ తమ ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, తను ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని ఎటపాక తెలుగు తమ్ముళు ఎమ్మెల్సీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తెలుగు యువత మాజీ జిల్లా నాయకులు నలజాల శ్రీకాంత్, మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు పాటి సంపత్ కుమార్, మండల ఐటిడిపి ఛాంపియన్ బాచినేని శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ అనంతబాబులా హత్యా రాజకీయాలు చేయడం లేదని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ఎమ్మెల్యే నియోజకవర్గంలో పనిచేస్తుంటే తాను ఇటువంటి విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక దళితుడిని చంపి డోర్ డెలివరీలు చేసే సాంప్రదాయం తమ ఎమ్మెల్యేకు లేదని తెలుగు తమ్ముళ్లు దుయ్యబట్టారు. విద్యుత్ చార్జీల విషయంలో అనంత ఉదయ భాస్కర్ మాట్లాడిన మాటలు అర్థరహితంగా ఉన్నాయన్నారు. గిరిజనులకు వ్యతిరేకంగా జీవో నెంబర్ 3 విషయంలో, వైసీపీ ప్రభుత్వం హయాంలోనే విద్యుత్ చార్జీలను పెంచే విధంగా జిఓ ఇచ్చి నేడు ఎమ్మెల్సీ ఇలా మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యలపై అసెంబ్లీలో తన గళాన్ని వినిపించిన మొట్టమొదటి ఎమ్మెల్యే శిరీష దేవి అని పేర్కొన్నారు. గోదావరి వరదల సమయంలో బాధితులకు అండగా నేనున్నానంటూ నిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉంటూ నిత్యవసరాలు, నగదు అందించిన ఘనత తమ ఎమ్మెల్యేకు దక్కుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలకు తన సొంత వాహనాన్ని అంబులెన్స్‌గా మార్చి ప్రజాసేవకు అంకితం ఇచ్చారని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా పేద ప్రజలకు, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి చేదోడు వాదోడుగా తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు ప్రభుత్వం ద్వారా వైద్య సహాయం నిమిత్తం సహాయం అందేలా చూస్తున్నారని తెలిపారు. నెల్లిపాక గ్రామానికి చెందిన కొత్తపల్లి మోక్షిత అనే బాలిక లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా వైద్య సహాయం నిమిత్తం 22 లక్షలు అవసరం కాగా రూ.11 లక్షలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రోగి కుటుంబ సభ్యులకు అందించినట్లు పేర్కొన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేపై ఇంటిలిజెన్స్ రిపోర్ట్ వ్యతిరేకంగా ఉందని రంపచోడవరం నియోజకవర్గానికి పార్టీ అధిష్టానం నుండి కొత్త ఇన్చార్జిని నియమిస్తున్నారనే మాటలు ఎమ్మెల్సీ అనంతబాబు మాట్లాడుతున్నారని, ఈ విషయంపై తమ అధినేత చంద్రబాబునాయుడు తనకేమైనా చెప్పారా అంటూ, తన వద్ద ఏమైనా ఆధారాలు ఉంటే చూపించాలని, అలాగే ఎమ్మెల్యేను కలవడానికి వస్తున్న ప్రజలను ఎమ్మెల్యే సెక్యూరిటీ, వ్యక్తిగత సిబ్బంది ఇబ్బందులు పెడుతున్నారని మాట్లాడటం చూస్తుంటే ఎన్నికల్లో ఘోర పరాజయం పొందిన తర్వాత ఏంమాట్లాడాలో తెలియక పిచ్చి పట్టి దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఎమ్మెల్సీ అనంతబాబు ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని తెలుగు తమ్ముళ్లు ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ అనంతబాబు ఇటువంటి చౌకబారు రాజకీయాలు, వ్యాఖ్యలు చేయడం మానకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని తెలుగు తమ్ముళ్లు హెచ్చరించారు.

చేయూత సంస్థ ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు

కాకినాడ, మేజర్ న్యూస్ : క్రిస్మస్ సంబరాలు ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ నల్లమిల్లి లక్ష్మి రాజ్యం సమక్షంలో చేయూత సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేయూత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రవికుమార్ మాట్లాడుతు చేయూత సంస్థకి అమ్మ పాత్ర పోషిస్తున్న ఆదిత్య విద్యాసంస్థలు డైరక్టర్ లక్ష్మి రాజ్యం అభినవ డొక్కా సీతమ్మగా పేరు తెచ్చుకున్నారని, గత నాలుగు సంవత్సరాలుగా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రతిరోజు 300మంది రోగుల సహాయకులకు భోజన పంపిణి చేయడం జరుగుతుందన్నారు. లక్ష్మిరాజ్యం మాట్లాడుతూ ప్రేమకు, ప్రపంచశాంతికి క్రీస్తు సందేశం సదా ఆచరణీయమని అందరూ బాగుండాలని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసి అనంతరం చేయూత సంస్థ లో ఆశ్రయం పొందుతున్న చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి వారితో ఘనంగా క్రిస్మస్ సంబరాలు చేసుకున్నారు. ప్రధాన కార్యదర్శి ఆలీమ్ మాట్లాడుతూ అమ్మగా పిల్లలను ఆదరిస్తూ వారికి కావలిసినవి సకాలంలో సమకూరుస్తూ చేయూత విద్యార్దులలో ఆత్మస్థైర్యాన్ని పెంచుతున్నారని అన్నారు.

జగన్మోహిని కేశవ స్వామి అన్నదాన పథకానికి విరాళం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : చరిత్ర ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి నిత్య అన్నదాన పథకానికి గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ వాస్తవ్యులు కోదండరామ సత్యనారాయణ రాజు, లక్ష్మి దుర్గ దంపతులు రూ.18 వేలు అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆశీర్వచనం స్వామివారి శేష వస్త్రాలు అందించారు. ఈవో భాగవతల వెంకటరమణమూర్తి స్వామివారి చిత్రపటం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ ఉత్తర వైపున కాళీ ప్రదేశంలో పార్కింగ్ సౌకర్యం భక్తులకు మరుగుదొడ్లు తదితర నిర్మాణాలు చేపట్టి తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. మరిన్ని విరాళాలు రాగానే అన్నదాన పథకాన్ని విస్తృత పరుస్తున్నట్లు చెప్పారు. ధనుర్మాస ఉత్సవాలు అనంతరం గోదాదేవి కల్యాణం ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు.

విధులకు డుమ్మా కొడుతున్న షిఫ్ట్ ఆపరేటర్లు

- పట్టించుకోని ట్రాన్స్కో అధికారులు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : గృహ వ్యవసాయ అవసరాలకు విద్యుత్తు నిరటంకంగా సరఫరా చేసేందుకు నియమించిన షిఫ్ట్ ఆపరేటర్లు ఇష్టానుసారంగా విధులకు డుమ్మా కొడుతున్నారు. వారిని నియంత్రించవలసిన ఉన్నత స్థాయి ట్రాన్స్కో అధికారులు పట్టించుకోకపోవడంతో కొందరు షిఫ్ట్ ఆపరేటర్‌లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల నూతనంగా నిర్మించిన అంకంపాలెం ట్రాన్స్కో సబ్ స్టేషన్ పరిధిలో కరెంటు సక్రమంగా సరఫరా చేసేందుకు నలుగురు షిఫ్ట్ ఆపరేటర్లును నియమించారు. అయితే ఇందులో ఒక షిఫ్ట్ ఆపరేటర్ విధులకు హాజరు కాకుండా పరిసర గ్రామాల్లో ప్రైవేట్ కరెంట్ పనులు చేసుకుంటున్నాడని గ్రామంలో విమర్శలు వినిపిస్తున్నాయి. మండల పరిధిలో అంకంపాలెం, లొల్ల, పేరవరం సబ్ స్టేషన్ లో 12 మంది షిఫ్ట్ ఆపరేటర్లు పనిచేస్తుండగా కొందరు అధికారులను ప్రసన్నం చేసుకుని ఇలా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా ట్రాన్స్కో అధికారులు విధులకు డుమ్మా కొడుతున్న షిఫ్ట్ ఆపరేటర్ల పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలి

- రంభాల నాగేశ్వరరావు

ఎటపాక, మేజర్ న్యూస్ : మండల పరిధిలో వున్నా ప్రతి గ్రామ పంచాయతీకి ఒక స్మశాన వాటిక తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి అని వైసీపీ సీనియర్ నాయకులు రంభాల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామంలో రెవిన్యూ సదస్సు ఎటపాక తహసీల్దార్ కారం సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైసీపీ సీనియర్ నాయకులు రంభాల నాగేశ్వరరావు పాల్గొని స్మశాన వాటిక కొరకు ఎటపాక తహసీల్దార్ కారం సుబ్బారావు కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వైసీపీ సీనియర్ నాయకులు రంభాల నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో వున్నా ప్రతి గ్రామ పంచాయతికి ఒక స్మశాన వాటిక తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి అని, ఎవ్వరైనా చనిపోతే దహన సంస్కారాలు చేయుటకు ఆరడుగుల నెల కావాలి కానీ, ఆరడుగుల నెల కోసం ఎన్నో అవస్థలు పడుతున్నారని, ముఖ్యంగా గిరిజన, దళిత, అడ్డుగు స్థాయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఎటపాక మండలంలో వున్న గుండాల కాలనీ, లక్ష్మి పురం, బసవగు గన్నవరం, గౌరీదేవి పేట తదితర గ్రామాల్లో ఎవరైనా ఒక వ్యక్తి చనిపోతే ఎక్కడికి తీసుకువెళ్ళి దహన కార్యక్రమం చేయాలో తెలియని స్థితి అని, కావున ఈ విషయం గురించి తహసీల్దార్ పై అధికారులకు తెలియజేయాలని, ఎటపాక మండలంలో వున్నా ప్రతి గ్రామ పంచాయతీకి ఒక స్మశాన వాటిక ఏర్పాటు చేయాలి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

ఏఎంసీ కుర్చీ ఎవరికి ?

- ఆశావహులు సంఖ్యా అధికమే

రావులపాలెం,మేజర్న్యూస్ : నియోజకవర్గంలో ఎమ్మెల్యే తరువాత స్థాయి ఏఎంసీ ఛైర్మెన్ ది అనడంలో సందేహం లేదు. ప్రోటోకాల్‌లో ఎమ్మెల్యేతోపాటు స్టేజిపై హోదా ఈయనకె దక్కుతుంది. కొత్తపేట నియోజకవర్గంలో వ్యవసాయ మార్కెట్ కమిటీలో దేశంలోనే ప్రసిద్ధి చెందిన అరటి మార్కెట్ రావులపాలెం లో ఉంది. ఈ అరటి మార్కెట్ ఇప్పుడున్న ఎమ్మెల్యే కృషితో అభివృద్ధి అయ్యింది అనడంలో సందేహం లేదు. కొత్తపేటలో కొబ్బరి కొనుగోలు, రావులపాలెంలో అరటి కొనుగోలు ద్వారా మంచి ఆదాయవనరులు ఉన్న మార్కెట్ కమిటీకి పదవికి మంచి డిమాండ్ ఉంటుంది. సంక్రాంతి కి మందే నామినేటెడ్ పదవులు భర్తీ ఉంటుంది అనేది అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఇదే అదునుగా భావించిన ఆశావహులు సంఖ్యా రోజురోజుకు పెరుగుతుంది. ఐతే ఇప్పటికే మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పదవి బిసి లకు ముఖ్యంగా శెట్టిబలిజ సామజిక వర్గానికి కేటాయించినట్లు విశ్వసనీయ సమాచారం. ఆ సామజికవర్గం లో ముందు వరుసలో వినిపించే పేరు గుత్తుల పట్టాభి రామారావు పేరు. ఈయన మొదటినుండి పార్టీ కోసం పనిచేసిన వ్యక్తి గా, క్రమశిక్షణను ఉల్లంఘించకుండా ఉండే కార్యకర్త ఉండి, ఇప్పుడున్న ఎమ్మెల్యే పార్టీలు మారినా ఇతను పార్టీ మారకుండా పార్టీని మండలంలో నడిపించే నాయకునిగా గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు,పార్టీ మండల అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రామారావు. గత ప్రభుత్వంలో ఎస్సి బీసీ లకు పెద్ద పీఠ వేస్తె అప్పుడు ఇదే పదవి మొదటి రెండేళ్లు బిసి శెట్టిబలిజ సామజికవర్గానికి కట్టబెట్టారు అప్పటి ఎమ్మెల్యే చిర్ల. ఇప్పుడు ఈయన కూడా ఇదే పార్ములా కొనసాగిస్తారు అనేది అందిరి నోటా వినిపిస్తున్న మాట. లేదా గత ప్రభుత్వంలో మొదటి రెండేళ్లకు బిసి కి తదుపరి ఎస్సి సామజికవర్గానికి కట్టబెట్టగా ఇప్పుడు మొదటి రెండేళ్లకు ఎస్సి కి కట్టబెడతారా అనేది ప్రశ్నర్థకం. ఐతే ఏ నియోజకవర్గానికి ఐనా ఏఎంసీ అనేది ఒకటే ఉంటుంది, కానీ ఈ నియోజకవర్గంలో రెండు మార్కెట్ కమిటీలు ఉన్నాయి. ఒకటి కొత్తపేట, రెండు ఆలమూరు. ఆలమూరు మొదట పూర్వపు ఆలమూరు నియోజకవర్గంలో ఉండగా, తదుపరి మండపేట నియోజకవర్గంలో ఆలమూరు కమిటీ భాగస్వామిగా ఉంది. దీని పరిధిలోకి కపిలేశ్వరం మండలం వస్తుంది. ఐతే కొత్తపేట బిసి కి కేటాయిస్తే ఆలమూరు కాపు లేదా ఎస్సి సామాజికవర్గానికి కేటాయించే అవకాశం ఉంది. ఐతే అధిక ప్రాధాన్యత ఉన్న కొత్తపేట ఛైర్మెన్ పదవికి ఫుల్ డిమాండ్ ఉంది. ఈ పదవిని శెట్టిబలిజ సామజికవర్గానికే చెందిన పెచ్చెట్టి చిన్నారావు, కేతా శ్రీను కూడా ఆశిస్తున్నట్లు తెలుస్తుంది. అలాగే క్షత్రియ సామజికవర్గం కూడా ఈ పదవిని ఆశిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా ఆత్రేయపురం మండలం నుండి ఈ పదవి కావాలనే వారు ఉన్నట్లు తెలుస్తుంది. వీరితో పాటు రావులపాలెంనకు చెందిన ఒకరు ఇప్పటికే ఆముదా ఛైర్మెన్ పదవి ఆశించి బంగపడ్డ నాయకుడు, చివరకు క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియంపబడి అసంతృప్తితో ఉన్న సతీష్ రాజు ఈ చైర్మన్ పదవి ఆశిస్తున్నట్లు కూడా తెలుస్తుంది. ఏదిఏమైనా ఈ పదవి ఎవరిని వరిస్తుందో వేచి చూద్దాం

క్రీస్తు బోధనలు అనుసరణీయం - ఎమ్మెల్యే బండారు

రావులపాలెం, మేజర్ న్యూస్ : ప్రపంచవ్యాప్తంగా చేసుకునే గొప్ప పండుగ క్రిస్మస్ అని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. బుధవారం రాత్రి వెదిరేశ్వరంలో బైబిల్ మిషన్ చర్చి అద్వర్యంలో పాస్టర్ తాడేపల్లి రత్నరాజు అధ్యక్షతన జరిగిన క్రిస్మస్ ఆరాధన కార్యక్రమంలో ముఖ్యతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ క్రీస్తు తన జీవిత కాలంలో చేసిన సేవ, ప్రేమ, దయ, కరుణ, శాంతి వంటి గుణాలు ఈనాడు ప్రపంచ వ్యాప్తంగా అనుచరిస్తున్నాయి అని, తానును తాను తగ్గించుకొనువాడు ధన్యుడు అనే క్రీస్తు వాక్యం ప్రతి ఒక్కరు అనుసరించి, క్రీస్తును పోలి నడుచుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యపు రాజు రామకృష్ణం రాజు, భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా అంతరాయం

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండల పరిధిలో డిసెంబర్ 27 వ తేదీ శుక్రవారం పెరవలి సబ్ స్టేషన్‌లోని 33/11 కె.వి పెరవలి విద్యుత్ ఉపకేంద్రం నందు ముక్కామల మరియు మల్లేశ్వరం ఫీడెర్ల ట్రీ కటింగ్ మరియు ఫీడెర్ మరమత్తులు నిమిత్తం, ముక్కమల,మల్లేశ్వరం, ఖండవల్లి,నల్లకులవారి పాలెం, గ్రామాలకు ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని నారాయణ అప్పారావు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఆపరేషన్, నిడదవోలు వారు తెలియజేశారు. కావున వ్యవసాయ విద్యుత్ సరఫరాను ఉదయం 4.00 గంటల నుండి ఉదయం 08 :00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 13.00 గంటలనుండి సాయంత్రం 05:00 గంటలవరకు విద్యుత్ ఇవ్వబడును.కావున వినియోగదారులు అందరూ సహకరించవల సిందిగా కోరుచున్నామన్నారు.

నిరంతర సాధనతో విజయం తథ్యం

- రంగ స్పోర్ట్స్ అధినేత రంగబాబు

కాకినాడ,మేజర్న్యూస్ : గెలుపు ఓటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తిని విద్యార్థులు అలవర్చుకోవాలని రంగ స్పోర్ట్స్ అధినేత, బ్యాడ్మింటన్ జాతీయ క్రీడాకారుడు టి.రంగబాబు తెలిపారు. స్థానిక శాంతినగర్‌లో గల శ్రీ అగస్త్య విశ్వక్ క్యాంపస్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఓటమి చెందినా నిరంతర ప్రయత్నం, సాధనతో పరిశ్రమిస్తే అది విజయంగా మారుతుందన్నారు.

ఓటమి తర్వాత గెలవడానికి ప్రయత్నించడమే జీవితమని ఆయన తెలియజేశారు. విద్యలో రాణిస్తూ ఐఐటీలోను, నీట్ లోను ర్యాంకులు సాధిస్తున్న శ్రీ అగస్త్య విద్యార్థులు ఒక ప్రక్క కాంపిటేటివ్ పరీక్షలకు నిరంతరం తరగతి గదిలో పరిశ్రమిస్తూనే కొద్దిసేపు ఈ క్రీడా ప్రాంగణంలో ఆటలుఆడడం ద్వారామానసిక ఉల్లాసాన్ని పొందడానికి వీలవుతుందని రంగ పేర్కొన్నారు. శ్రీఅగస్త్య విద్యా సంస్థల కరస్పాండెంట్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు(డిఎన్ఆర్) మాట్లాడుతూ అటు అత్యుత్తమ రీతిలో నిపుణులైన ఫ్యాకల్టీతో విద్యాబోధన చేస్తూనే, మరో ప్రక్క విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలిగించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలియజేశారు.

బాక్స్ క్రికెట్ స్టేడియం తరహాలో నిర్మించిన ఈ ప్రాంగణంలో క్రికెట్‌తోపాటు ఇతర క్రీడలకు సమప్రాధాన్యత ఇస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులతో పాటు వారికి బోధించే అధ్యాపకులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా వారిమధ్య గురుశిష్య బంధం సానుకూలమైన రీతిలో ఉండేందుకు తమ విద్యాసంస్థలు ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ అగస్త్య విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, పీఈటీలు, బోధనేతర సిబ్బంది,పాల్గొన్నారు.

వంగవీటి రంగాకు ఘన నివాళులు

రావులపాలెం, మేజర్ న్యూస్ : వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భముగా మండల వ్యాప్తంగా గ్రామల్లో ఘనమైన నివాళులు అర్పించారు. రావులపాలెంలో జరిగిన కార్యక్రమంలో తెలుగు దేశం రైతు విభాగం ప్రధాన కార్యదర్శి, కాపు నేత ఆకుల రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా వారు మాట్లడుతూ తుదిశ్వాస విడిచేవరకు పేదల పక్షాన నిలబడి, ఆఖరి రక్తపు బొట్టు వరకు పేదల అభ్యున్నతే ధ్యేయంగా జీవించినటువంటి మహానాయకుడు, బెజవాడ పులిబిడ్డ వంగవీటి మోహన రంగా అని ఆయన పేర్కొన్నారు. అలాగే గోపాలపురంలో మైగాపుల గురవయ్య నాయుడు, అధికారి నాగు విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ పేదల కోసం గొప్ప పోరాటం చేసి, వారి గుండెల్లో దేవుడిగా నిలిచిన గొప్ప సేవకుడు అని కొనియాడారు. పొడగట్లపల్లిలో సకినాల గణపతి, గోపిశెట్టి సత్తిబాబు, బండారు శ్రీనివాస్, కుంచనపల్లి దొరబాబు, గోపిశెట్టి దొరబాబు తదితరులు పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు.

పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ సమావేశం

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండల పరిషత్ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శులుతో ఎంపీ డి ఓ యాదగిరేశ్వరరావు గురువారం రివ్యూ సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహించిన ఈ కార్యక్రమంలోహౌసింగ్ ప్రోగ్రాస్ పీఎం ఏ వై గ్రామీణ, పీఎం జన్మన్, డైలీ అటెండెన్స్,వాటర్ ట్యాంక్ క్లీనింగ్ తదితరవాటిపై రివ్యూ సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పి ఎస్ లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు ఉన్నారు.

రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలో మండల విద్యార్థులు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కర్నూలు జిల్లాలో ఈ నెల 22 నుంచి26 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి 10సబ్ జూనియర్ నెట్ బాల్ పోటీల్లో ఆత్రేయపురం మండల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. రాష్ట్ర జట్టులో ఎంపికైనవారిలో ఆత్రేయపురం మహత్మా గాంధీ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థి పమ్మి రంజిత్ కుమార్, మహర్షి విద్యానికేతన్‌లో 6వ తరగతి విద్యార్థి కడలి సత్యకుమార్, మెర్లపాలెం జెడ్పీ హైస్కూల్ 8వ తరగతి విద్యార్థి అత్తిలి హర్షవర్ధన, వెంకట రమణ, లోల్ల జెడ్పీ హైస్కూలు 10వ తరగతి విద్యార్థులు కల్లూరి ఆదినారాయణ, కాకులపాటి కమల వెంకటేష్ లు స్థానం పొందినట్లు మండల విద్యాశాఖ అధికారులు పి.వరప్రసాద్, పి.సాహేబ్ తెలిపారు. విద్యార్థులను మహత్మా గాంధీ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సెక్రటరీ పీ.ఎస్.రాజు, మహర్షి విద్యా నికేతన్ డైరెకెర్ ఎన్.వి.రామరాజు, పిఈటిలు నంబూరి రవిరాజు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయలు, పిఈటీలు ఆయా గ్రామాల సర్పంచ్‌లు అభినందించారు.

నవోదయలో వీరబాల దినోత్సవం

పెద్దాపురంరూరల్,మేజర్న్యూస్ : పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో హిందీ ఉపాధ్యాయులు ఎస్.పి.సింగ్, చిత్రకళ ఉపాధ్యాయులు వీరాస్వామిల ఆధ్వర్యంలో వీరబాల దివస్ ఘనంగా జరిగింది. గురువారం వీరబాల దినోత్సవం పురస్కరించుకుని విద్యాలయంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, చిత్రకళ పోటీలు జరిగాయి. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సనపాల సత్యనారాయణ మాట్లాడుతూ బాలల్లో దేశభక్తిని పెంపొందించే 4.0లో భాగంగా భారత రక్షణ మరియు విద్యా మంత్రిత్వ శాఖల పిలుపు మేరకు ఈ కార్యక్రమం జరిగిందని ఆయన తెలిపారు.

నేరాల నియంత్రణకు డ్రోన్ల టెక్నాలజి వినియోగం

– ఏలూరు రేంజ్ డి.ఐ.జి అశోక్ కుమార్

పెద్దాపురంరూరల్,మేజర్న్యూస్: నేరాల నియంత్రణకు డ్రోన్ల టెక్నాలజిని వినియోగంలోకి తీసుకొస్తున్నట్లు ఏలూరు రేంజ్ డిఐజి అశోక్ కుమార్ పేర్కొన్నారు. వార్షిక తనిఖీలలో భాగంగా గురువారం పెద్దాపురం సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతం కంటే నేరాల సంఖ్య తగ్గినప్పటికి సాంకేతికతను ఆసరాగా తీసుకుని సైబర్ నేరాలు పెరిగాయని, వీటి నియంత్రణకు సాంకేతికత పరిజ్ఞానంతో పాటు డ్రోన్ల సహకారంతో పోలీస్ యంత్రాంగం వాడుకుంటుందని, డిఐజి అశోక్ కుమార్ విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాకినాడ జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్, ట్రైనీ ఎస్‌పి, డిఎస్‌పి డి.శ్రీహరిరాజు, సిఐలు అంకబాబు, కృష్ణ భగవాన్, వై.ఆర్.కె.శ్రీనివాస్, సూర్య అప్పారావు, గీతా రామకృష్ణ, చెన్నకేశవరావు, పెద్దాపురం ఎస్సై వి.మౌనిక, తదితరులు ఉన్నారు.

– మతోన్మాద శక్తులకు అడ్డుకుందాం
– సిపిఐ శత వార్షికోత్సవాల జెండా ఆవిష్కరణలో
సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు

శ్రామికుల పక్షాన నిలిచేది సీపీఐ మాత్రమే

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : పేదల పక్షాన నిలిసేది సీపీఐ. పార్టీనే నని.సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపునిచ్చారు. గురువారము ఉదయం నుండి సీపీఐ శత వార్షికోత్సవాలు జిల్లా వ్యాప్తంగా 32 ప్రాంతాలలో ఘనంగా ఆవిష్కరణలు జరిగాయి

రాజమండ్రిలో సీపీఐ కార్యాలయం, కూరగాయల మార్కెట్, అపరాల మార్కెట్, కొత్తపేట, క్వారీ ఏరియా సెంటర్ తదితర ప్రాంతాల్లో శత వసంతాల వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ. కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26, 1925 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్‌లో ప్రారంభించడం జరిగిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిర్బంధంలో పుట్టి పెరిగిన పార్టీ అన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్రం రావాలని పిలుపునిచ్చినటువంటి ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. దేశవ్యాప్తంగా కష్టజీవులు, శ్రమజీవులు తరపున నిలబడినటువంటి పార్టీ అని తెలిపారు. దున్నే వారికి భూమి నినాదంతో భూ పోరాటము ద్వార వేలాది ఎకరాలను పేదలకు బూపంపిణి చేపట్టడం జరిగిందన్నారు.నేడు బీజేపీ ప్రభుత్వం మతోన్మాద నినాదంతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందని విమర్శించారు దీని పై ప్రజలు అప్రమత్తంగా వుండాలని పిలుపునిచ్చారు.

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, జట్ల లేబర్ యూనియన్ అధ్యక్షుడు కె రాంబాబు మాట్లాడుతూ జనవరి 2 నుంచి 10వ తేదీ వరకు ఇళ్లస్థలాలు పై దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలకు సూచించారు గత ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇవ్వలేకపోయారని గత ఎన్నికల్లో టిడిపి పార్టీ పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు, ఇంటి నిర్మాణానికి 4 లక్షలు మేనిఫెస్టోలో పేర్కొనడం జరిగిందన్నారు. ఇంటి నిర్మాణానికి గాను ఐదు లక్షల ఇవ్వాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. కరెంటు చార్జీలు 15 వేల 484 కోట్ల రూపాయలు ప్రజలపై భారం వేస్తోందన్నారు. ట్రూ అప్ చార్జీల పేరుతో 6 వేల 72 కోట్లు , సర్ చార్జీల పేరుతో 9 వేల 412 కోట్లు ప్రజలపై పన్ను భారం మోపుతున్నారు అన్నారు.

విద్యుత్ చార్జీల భారాన్ని ఉపసంహరించుకునేంతవరకు కమ్యూనిస్టు పార్టీ జనవరి మాసంలో ఉధృతం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి ప్రజలపై భారం పడకుండా జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ చార్జీలు తగ్గించేంతవరకు నిరసన కార్యక్రమాలలో మేధావులు, కార్మిక, రైతులు, వ్యాపార వాణిజ్య వ్యాపారస్తులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి వి కొండలరావు, సహాయ కార్యదర్శి, జట్ల సంఘము కార్యదర్శి సప్పా రమణ పార్టీ నగర కార్యవర్గ సభ్యులు నల్ల రామారావు, సేపెని రమణమ్మ, సిడగం నౌరుజీ, టీ నాగేశ్వరావు, పి లావణ్య పార్టీ సీనియర్ల యడ్ల లక్ష్మి, మహంతి లక్ష్మణరావు, వానపల్లి సూర్యనారాయణ, నాగమణి, సంక్రావు, బేగం మున్సిపాల్ అధ్యక్షుడు రమణ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 31న మున్సిపల్ బడ్జెట్ సమావేశం

పెద్దాపురం, మేజర్ న్యూస్ : ఈ నెల 31వ తేదిన ఉదయం 10.30 గంటలకు మున్సిపల్ కౌన్సిలు సమావేశపు హాలు నందు పెద్దాపురం పురపాలక సంఘం 2025-26 బడ్జెట్ సమావేశం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన నిర్వహించబడునని మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్సన్ మెంబర్లు హాజరు కానున్నారని, విధిగా మున్సిపల్ శాఖల విభాగాధిపతులు హాజరు కావాలని ఆమె తెలిపారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట

కొవ్వూరు,మేజర్న్యూస్ : రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని కోరుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిసెంబర్ 27 తేదీన నిర్వహించు పోరుబాటలో నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కొవ్వూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తలారి వెంకట్రావు కోరారు. గురువారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 27వ తేదీ ఉదయం 10 గంటలకు విజయ విహార్ సెంటర్ నుండి ర్యాలీగా బయలుదేరి ఏ.డి.ఈ కార్యాలయంకు చేరుకొని నిరసన తెలియజేయడం జరుగుతుం దన్నారు. కొవ్వూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోడూరి శివరామకృష్ణ, పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖ, కొవ్వూరు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకర సత్యనారాయణ, చాగల్లు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెల్లింపుల దుర్గా మల్లేశ్వరరావు, చాగల్లు మండల పరిషత్ అధ్యక్షులు మట్ట వీరస్వామి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ, కొవ్వూరు మున్సిపల్ కౌన్సిలర్ కంటమణి రమేష్, కో ఆప్షన్ సభ్యులు అహ్మద్ అలీ, తాళ్లపూడి మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, కవల నాగేశ్వరరావు, మద్దుకూరు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

'గాడ్స్ క్రియేషన్స్' ఆధ్వర్యంలో పర్యావరణ మొక్కల ప్రదర్శన

కాకినాడ, మేజర్ న్యూస్ : గాడ్స్ క్రియేషన్స్ గిఫ్టింగ్ ప్లాంట్స్ సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ ప్రధాన అంశంగా మొక్కల ప్రేమికులందరికీ అందుబాటులో ఉండే విధంగా ఈనెల 31 మరియు జనవరి ఒకటో తేదీన మొక్కల ప్రదర్శనను నిర్వహి స్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకురాలు శ్రీమతి మైలవరపు సుమన సత్యనారాయణ తెలిపారు. రెండు రోజులపాటు స్థానిక వివేకానంద పార్కు ప్రధాన గేటు సమీపన "గాడ్స్ క్రియేషన్స్ గిఫ్టింగ్ ప్లాంట్స్ నోబుల్ మెషిన్" పేరిట ప్రదర్శనను నిర్వహిస్తున్నామని, కొత్త సంవత్సర వేడుకలలో పచ్చని మొక్కలను బహుమతిగా అందజేసి నిరంతరము ఆ వేడుకల ఆనందాన్ని మొక్కల రూపంలో అనుభవించే విధంగా ఈ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అందరూ ప్రోత్సహించాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. మొక్కల ప్రేమికులందరికీ అందుబాటులో ఉండే విధంగా మొక్కలను సాంప్రదాయ సేంద్రీయ ఎరువులో తయారుచేయించడం జరిగిం దన్నారు. ఇతర వివరాల కోసం 94402 76788లో సంప్రదిం చవచ్చన్నారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఉద్దమ్ సింగ్ జయంతి వేడుకలు

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ ఐడిఎ శాఖ, నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉద్దమ్ సింగ్ జయంతి వేడుకలు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలియజేశారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, తీవ్రవాద స్వాతంత్ర్య సేనానిగా ప్రసిద్ధి పొందిన గొప్ప దేశభక్తుడు ఉద్దమ్ సింగ్ జయంతి వేడుకలు అదిత్య డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో జరిగాయి. ఉద్దమ్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసిన డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఉధమ్ సింగ్ గదర్ పార్టీకి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు, జలియన్‌వాలాబాగ్ మారణకాండకు ప్రతీకారంగా లండన్‌లో మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ జనరల్ ఓ.డయ్యర్‌ను చంపిన దేశభక్తుడు ఉద్దమ్ సింగ్ అని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ వ్యవస్థాపకులు మరియు రాష్ట్ర ఐడిఎ కన్వీనర్ డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ జలియన్‌వాలాబాగ్ దురాకాండ సూత్రధారి జనరల్ ఓ.డయ్యర్ ను చంపి దేశభక్తిని చాటుకున్న విప్లవవీరుడు, జాతి గర్వించదగ్గ దేశభక్తుడు ఉద్దమ్ సింగ్ అని అన్నారు. మనకి జన్మనిచ్చిన తల్లిదండ్రులు,మనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు,మనకు అన్నం పెట్టే రైతు మన దేశానికి సరిహద్దులలో వారి ప్రాణాలు పణంగా పెట్టే జవానులే మనకు నిజమైన హీరోలని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన యూరాలజిస్ట్ డాక్టర్ హర్ష మాట్లాడుతూ యువత గుండెల నిండా దేశభక్తి కలిగి ఉండాలని, స్వాతంత్ర సమరయోధులను స్మరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్. బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారి తేజేశ్వరరావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రెండు పార్టీల విలీన సభ పోస్టర్లు, కరపత్రాల విడుదల

కాకినాడ, మేజర్ న్యూస్ : సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ 2013లో రాజకీయ విభేదాలు కారణంతో రెండుగా చీలిపోయింది. తిరిగి రెండు పార్టీలు రాజకీయ విభేదాలు, నిర్మాణ సమస్యలు పరిష్కరించుకొని ఒకే న్యూడెమోక్రసీగా ఏర్పడాలని రెండు కేంద్ర కమిటీలు చర్చించి నిర్ణయించాయి. ఆ మేరకు 28 నవంబర్ 2024, శనివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీన సభ జరుగుతుంది. ఆ సభను విజయవంతం చేయాలని పార్టీ పోస్టర్లు కరపత్రాలు విడుదల చేసింది. కాకినాడలో గురువారం ఉదయం పాత బస్టాండ్‌లో గల ఐఎఫ్‌టియు జిల్లాకార్యాలయంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి జె వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాలవకవర్గ పార్టీలన్నీ పెద్ద పెట్టుబడిదారులకు, కార్పొరేట్ కంపెనీలకు దేశ సంపదలు లూటీ చేయడానికి అవకాశాలు కల్పిస్తున్నాయని విమర్శించారు. దేశ ప్రజలకు మాత్రం ఆకలి, దారిద్యం, నిరుద్యోగం, నిరక్షరాస్యతలను మిగిల్చాయని విమర్శించారు. ప్రజలపై ప్రత్యక్ష పరోక్ష పన్నుల భారం మోపుతూ, ధరలబారాన్ని ప్రజల నెత్తిన రుద్దుతున్నారని, కార్పొరేట్ కంపెనీలకు వరాల జల్లులు కురిపిస్తున్నారని, రాయితీలు కల్పిస్తున్నారని విమర్శించారు. దేశ ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టు విప్లవకారుల ఐక్యత అత్యవసరమని, అందులో భాగంగానే రెండు న్యూడెమోక్రసీ పార్టీలు విలీనం కావడంతో ప్రజా పోరాటాలకు మరింత బలం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపి నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ వ్యూహంలో భాగంగా రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతుందని, ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తుందని, ప్రజల తరఫున మాట్లాడేవారిని నిలదీసే వారిని నిర్బంధిస్తున్నారని, అందులో భాగమే ఉపా చట్టం పేరుతో జరుగుతున్న అరెస్టులు, భీమా కోరిక అరెస్టులు అని విమర్శించారు. ఆపరేషన్ కగారు పేరుతో దండకారణ్యంలోని సంపదలను కొల్లగొట్టడానికి, ఆదివాసీలను అడవుల నుండి నెట్టివేయడానికి, అటవీ సంపదలను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి, విదేశాలతో యుద్ధం చేయాల్సిన సైన్యాన్ని, దేశ ప్రజల పైన ఆదివాసీల పైన ఉసు గొలుపుతున్నారని విమర్శించారు. ఇట్లాంటి ఫాసిస్ట్ నిర్బంధాల కాలంలో కమ్యూనిస్టు విప్లవకారుల ఐక్యత ఈ దేశానికి అత్యంత ఆవశ్యకమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జి.రాజ్ కుమార్, బొడ్డు సత్యనారాయణ మూర్తి, లోవరాజు, ఎల్లారావు, దుర్గారావు, సత్తిబాబు, అనూక్ తదితరులు పాల్గొన్నారు.

ఈతకోట హైస్కూల్ విద్యార్థి నెట్ బాల్‌లో జాతీయ స్థాయికి ఎంపిక

రావులపాలెం, మేజర్ న్యూస్ : కర్నూల్ నందు జరిగిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీల నందు అండర్ 16 బాలుర మరియు బాలికల నెట్ బాల్ పోటీలలో 8 తరగతి చదువుతున్న విద్యార్థి యార్లగడ్డ లావణ్య జాతీయ స్థాయికి ఎంపికయింది అని రాష్ట్రస్థాయి నెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ పల్లా శ్రీనివాస్ తెలిపారు. ఈతకోట హైస్కూల్ హెచ్ఎం కె.ఎస్.వి.కృష్ణారెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ పి.రమేష్, వైస్ చైర్మన్ కే.నాగమణి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. సర్పంచ్ సుబ్బలక్ష్మి నాగేశ్వరావు, ఉప సర్పంచ్ వై.నాగార్జున, ఎంపీటీసీ హరిబాబు, ఎంపీటీసీ బి.సీతారత్నం అభినందించారు. త్వరలో చెన్నైలో జరుగు జాతీయస్థాయి పోటీలో పాల్గొంటుందని హెచ్ఎం కృష్ణారెడ్డి తెలియజేశారు.

క్రీడాకారులకు 600 దుప్పట్లు పంపిణి

రావులపాలెం, మేజర్ న్యూస్ : రావులపాలెం సిఆర్‌సిలో రాష్ట్ర స్థాయి 50వ జూనియర్ కబడ్డీ పోటీలు గత నాలుగు రోజులు నుండి జరుగగా, మంగళవారం రాత్రి ఘనంగా ముగిసాయి. ఈ పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల నుండి సుమారు ఆరువందల మంది క్రీడాకారులు పాల్గొని తిరుగు ప్రయాణమైన సమయంలో చలి తీవ్రత ఎక్కువుగా ఉండడంతో రావులపాలెంనకు చెంది ప్రముఖ పారిశ్రామిక వేత్త చిన్నం తేజరెడ్డి 600 దుప్పట్లు ప్లేయర్స్ సిఆర్‌సి వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు విక్టరీ వెంకటరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసారు.

శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానంకు అన్నప్రసాదం తయారీకి వంటపాత్రలు బహుకరణ

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ప్రతీ ఆదివారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వ ర్యంలో అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించడంలో భాగంగా అన్నప్రసాదం తయారీకి అవసరమగు వంట పాత్రలు గండేపల్లి వాస్తవ్యులు పసుమర్తి సావిత్రి దేవస్థానంకు వంటపాత్రల వితరణ చేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ మాట్లాడుతూ వంటపాత్రలను అందజేసిన భక్తులకు అభినందనలు తెలుపుతూ అమ్మవారి అన్నదాన కార్యక్రమానికి విరివిగా విరాళాలు చెల్లించి, అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, తదితరులు పాల్గొన్నారు.

విక్టరీ వెంకటేష్, డైరెక్టర్ అనిల్ రావిపూడి అతిథులుగా 'సంక్రాంతి సంబరాలకి వచ్చేస్తున్నాం'

– ఈ శనివారం 3 గంటలకు, కాకినాడలో!

కాకినాడ, మేజర్ న్యూస్ : నిరంతరం వినోద కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు రెండు రాష్ట్రాల్లోని ముఖ్యపట్టణాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ బుల్లితెర అభిమానులను పలకరిస్తోంది. ఈ ఏడాది వరుస ఈవెంట్లతో అలరించిన జీ తెలుగు 2025 సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేందుకు సిద్ధమైంది. తెలుగువారి పెద్ద పండగైన సంక్రాంతిని మరింత సంబరంగా జరుపుకునేందుకు మన కాకినాడకు వచ్చేస్తోంది. హీరో విక్టరీ వెంకటేష్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి ముఖ్యఅతిథులుగా సంక్రాంతి స్పెషల్ ఈవెంట్ 'సంక్రాంతి సంబరాలకు వచ్చేస్తున్నాం' అంటూ కాకినాడలో సంక్రాంతి సంబరాలు చేయనుంది జీ తెలుగు. 'సంక్రాంతికి వచ్చేస్తున్నాం' మూవీ టీమ్ సందడి చేయనున్న జీ తెలుగు ప్రత్యేక కార్యక్రమం 'సంక్రాంతి సంబరాలకి వచ్చేస్తున్నాం' డిసెంబర్ 28 శనివారం 3 గంటలకు.. మన కాకినాడలో!కాకినాడలోని పిఠాపురం రాజా ప్రభుత్వ కళాశాల గ్రౌండ్ వేదికగా జీ తెలుగు సంక్రాంతి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనుంది. బుల్లితెర అభిమానుల సందడితో కోలాహలంగా జరగనున్న ఈ కార్యక్రమానికి యాంకర్ రవి వ్యాఖ్యాతగా వ్యవహరించనుండగా జీ తెలుగు సీరియల్స్ నటీనటులు సందడి చేయనున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో 'సంక్రాంతికి వచ్చేస్తున్నాం' మూవీ టీమ్ కూడా పాల్గొని అభిమానులను అలరించనుంది. హీరో విక్టరీ వెంకటేష్, డైరెక్టర్ అనిల్ రావిపూడి, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరితోపాటు సీనియర్ నటులు రాజేంద్ర ప్రసాద్, ఆమని, శ్రీలక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. బుల్లితెరపై నటనతో అలరిస్తున్న జీ తెలుగు తారలు తమ అభిమానులతో కలిసి సంక్రాంతి జరుపుకునేందుకు మన కాకినాడ వచ్చేస్తున్నారు.

నియోజకవర్గంలో 12335 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

– జిల్లా సివిల్ సప్లై మేనేజర్ గణేష్ కుమార్

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రంపచోడవరం నియోజకవర్గంలోఇప్పటి వరకు12335 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసినట్లు జిల్లా సివిల్ సప్లై మేనేజర్ గణేష్ కుమార్ తెలిపారు. గురువారంమండలంలోని దూసరపాము గ్రామంలో రైతుల ఆరబెట్టిన ధాన్యం ఆయనపరిశీలించారు. గతంలో15 శాతం తేమ ఉన్న ధాన్యం కొనుగోలు చేసే వారిమని ప్రస్తుతం సైక్లోన్ కారణంగా19 శాతంతేమ ఉన్న ధాన్యం కొనుగోలు చేస్తామని గణేష్ కుమార్ తెలిపారు. రైతులకు ధాన్యం సొమ్ము 24 నుండి 48 గంటల్లో వారి ఖాతాలో జమ అవుతుందని ఈ మేరకు రైతులను ఇబ్బంది పెట్టకుండా వారి అవసరాలకు సొమ్ములు అంద చేయాలనిబ్యాంకు అధికారులు, పోస్టల్ అధికారులకు చెప్పడం జరిగిందన్నారు.రైతులు వరి కుప్పలపైతార్పాలిన్ కప్పి ధాన్యం తడిసి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సివిల్ సప్లై మేనేజర్ వెంట తాహసిల్దార్ అల్లు సత్యనారాయణ, విఆర్వో నానాజీ, వ్యవసాయ అసిస్టెంట్లు ప్రదీప్ కుమార్, శివ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

కోడిపందాలు నిర్వహించే బరులను పరిశీలించిన పోలీసులు

జగ్గంపేట, మేజర్ న్యూస్ : రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జగ్గంపేట సర్కిల్ పరిధిలో ఎక్కడైనా పేకాట, గుండాట,వంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు అన్నారు. జగ్గంపేట సిఐ వైఆర్‌కె ఆధ్వర్యంలో పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు గురువారం గతంలో కోడిపందాలు నిర్వహించిన ప్రదేశాలతో పాటు, అనుమానిత ప్రదేశాలైన జగ్గంపేట శివారు బాలాజీ నగర్ దగ్గరలోని ప్రదేశం, కాట్రావులపల్లి, రాజపూడి గ్రామాల్లోని మామిడి తోటలను, కాళీ ప్రదేశాలను పరిశీలించారు. యువకులతో మాట్లాడి ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సమాచారం అందించాలని కోరారు. పోలీస్ నిబంధనలకు వ్యతిరేకంగా చట్ట వ్యతిరేక జూదాలు, కోడి పందాలు నిర్వహిస్తే నిర్వాహకులతో పాటు భూ యజమానులపై కూడా చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దాపురం ఎస్‌డిపివో అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు, జగ్గంపేట రెవెన్యూ ఇన్స్పెక్టర్ వడ్డీ శ్రీనివాసరావు, విఆర్వోలు వీర్రాజు, సత్య కుమార్, అప్పారావు, శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు



కొవ్వూరు, మేజర్ న్యూస్ : నూతన సంవత్సర వేడుకలలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ అన్నారు. వార్షిక తనిఖీలలో భాగంగా గురువారం కొవ్వూరు పట్టణంలోని రూరల్ సర్కిల్ ఆఫీసుకు విచ్చేసిన ఆయన మాట్లాడుతూ పండుగను యువత కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని, మద్యం సేవించి రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 31వ తేదీ రాత్రి జిల్లా పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరిగిందని, డ్రగ్స్ నియంత్రణలో ప్రత్యేక మెగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తులను అరెస్టు చేసి కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు.నేరాలను అరికట్టడంలో పోలీస్ వారికి సహకరించాలని కోరారు. నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు అవసరం ఉందని జిల్లా అంతటా 1800 సీసీ కెమెరాలు, పనిచేస్తున్నాయని 2025 మార్చినాటికి జిల్లా అంతటా ఐదు వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయాల్లో వద్ద ప్రధాన కూడలి వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కొవ్వూరు పట్టణ గ్రామీణ పోలీస్ సిబ్బందిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.విశ్వం, కొవ్వూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. విజయబాబు, కొవ్వూరు రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీహరి. కానిస్టేబుల

సామాజిక న్యాయానికై పోరాడిన వంగవీటి

కాకినాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర రాజకీయాలలో ప్రముఖ పాత్ర పోషించిన వంగవీటి మోహన రంగా సామాజిక న్యాయానికై నిరంతరం పోరాడారని పోలీసుశాఖ విశ్రాంత ఉద్యోగి బుద్ధరాజు సత్యనారాయణరాజు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిలేని వారికి భూ పంపిణీ, అట్టడుగు వర్గాల సంక్షేమం తదితర సామాజిక అంశాలపై నిత్యం పోరాడిన గొప్ప వ్యక్తి వంగవీటి మోహన రంగా అని అన్నారు. రంగా తన రాజకీయ పనిలో ఎక్కువ భాగం సామాజిక న్యాయ సమస్యలపై దృష్టి సారించారని అన్నారు. భూ పంపిణీ కోసం నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో 1988 డిసెంబర్ 26న ఆయన హత్యకు గురి అయ్యారని సత్యనారాయణరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దూసరపాము, చెరుకుంపాలెం పంచాయతీలలో రెవెన్యూ గ్రామ సభలు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని దూసర పాము, చెరుకుంపాలెం పంచాయతీలలో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు. గురువారం తహసిల్దార్ అల్లు సత్యనారాయణ ఆధ్వర్యంలో చెరుకుంపాలెం, బోర్నగూడెం గ్రామాలలో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు. అలానేసుబ్బంపాడు, ఎర్రంపాడు గ్రామాలలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్ చెల్లయ్యమ్మ ఆధ్వర్యంలోరెవెన్యూ గ్రామసభలు నిర్వహించడం జరిగింది. సుబ్బంపాడు గ్రామ సభలో2 దరఖాస్తులు రావడం జరిగిందని ఒకటి ముటేషన్ చేయాలని, మరొకటి పేరు సరి చేయాలని రైతుల నుండి అర్జీలు ఇచ్చినట్లు ఆర్ ఐ చెల్లయ్యమ్మ తెలిపారు. సర్పంచ్ చిడి శివ, విఆర్వోఆన్నిక శ్రీనివాసు, సర్వేయర్లు రాంబాబు, అప్పన్న రెడ్డి గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు

పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ

- ఘనంగా సిపిఐ శతాబ్ది ఉత్సవ వేడుకలు

- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలి

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్

కాకినాడ, మేజర్ న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతాబ్ది ఉత్సవ వేడుకలు కాకినాడలో గురువారం ఉదయం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి.అన్నవరం అధ్యక్షతన గోకులం, ఎస్.అచ్చుతాపురం, జన చైతన్య లేఅవుట్ పాకల వద్ద జండా ఆవిష్కరణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ముందుగా సిపిఐ జెండాను తోకల ప్రసాద్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తోకల ప్రసాద్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతాబ్ది ఉత్సవాలు కాకినాడ జిల్లాలో ఘనంగా నిర్వహించుకున్నామని, బడుగు,బలహీన, పేద,ప్రజల సమస్యలపై, కుల మతాలకతీతంగా నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అని, శ్రామికులకు అండగా ఉండే సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వాడవాడలా ఘనంగా జరుగుతున్నాయని, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఆవిర్భవించిందని, వందేళ్లు పూర్తిచేసుకున్న చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని, దేశవ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని అని ఆయన అన్నారు. ప్రజలపై భారాల మోపిన, నిత్యవసర అధిక ధరలు, విద్యుత్ చార్జీలు రవాణా చార్జీలపై అధిక అధిక ధరల భారాలు మోపితే సహించేది లేదని, ప్రజాల శ్రేయస్సు కొరకు ప్రజల పార్టీగా, ఉద్యమ స్ఫూర్తితో ముక్తకంఠంతో గళం విప్పుతూ నిరంతరం ఉద్యమాలు చేపడతామని ఆయనఅన్నారు. ఎన్డీఏ కూటమి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల హామీలను తక్షణమే అమలు చేయాలని, గత ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసిన స్థలాలు ఎక్కడున్నావు చూపించలేదని అందుకే గత ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని, ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మంజూరు చేస్తానన్న గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు భూమిని, అర్బన్ ప్రాంతంలో రెండు సెంట్లు భూమిని, బిల్డింగ్ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు తక్షణమే అమలు చేయాలని, విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెబుతూనే దొడ్డిదారిన స్మార్ట్ మీటర్ బిగింపులు చేపడుతున్నారని, విద్యుత్ ఛార్జీలపై అదనపు భారాలు మోపుతూ, సర్‌చార్జీలతో పేరుతో అధిక ధరలు వసూలు చేస్తున్నారని, ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఏడు మాసాలు గడుస్తున్న ఒక్క పెన్షన్ తప్ప ఏ ఒక్క పథకము పూర్తిస్థాయిలో ఇప్పటివరకు అమలు చెయ్యలేదని, మున్సిపల్ కార్మికుల సమ్మెలో ఒప్పందం ప్రకారం కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును యధావిధిగా అమలుచేసి సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన అన్నారు. అనంతరం సిపిఐ వందేళ్ళ సంవత్సరాల కేకును కట్ చేస్తూ పార్టీ సభ్యులందరికీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు జి. వెంకన్నబాబు, పార్టీ సభ్యులు మంత్ర, గురుదేవ్, లోవరాజు, భద్రరావు, వెంకటేష్, నరసయ్య, దుర్గమ్మ, అప్పయ్యమ్మ, కుమారి, సత్యనారాయణ, అప్పన్న, సూరిబాబు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేసాం

- ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : ఏలూరు రేంజ్ పరిధిలో ఉన్న ఆరు జిల్లాల్లో పాత నేరస్తుల మీద నిఘా ఏర్పాటు చేసి స్పెషల్ డ్రైవ్ చేస్తున్నామని ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం కాకినాడ రూరల్ సర్కిల్ పోలీస్ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేసిన ఆయన అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ జిల్లాలో ఈమధ్యకాలంలో కాకినాడ,పెద్దాపురం సబ్ డివిజన్ల పరిధిలో వేరువేరుగా త్రిపుల్ మర్డర్ లు జరిగాయని ఈ సంఘటనల దృశ్యా గ్రామాల్లో ఏదైనా సమస్యలు ఏర్పడితే లా అండ్ ఆర్డర్ సమస్య కలగకుండా సమస్యలు పరిష్కరించాలని జిల్లా పోలీస్ అధికారులు ఆదేశాలు జారీ చేశామన్నారు. నేరస్తులు నివాసం ఒకచోట.. దొంగతనాలు మరొకచోట చేస్తున్నారన్నారు. రెండు చోట్ల పోలీసు అధికారులను సమన్వయం చేసి కేసులు చేదిస్తున్నామన్నారు. చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడిన ఫోక్సో నేరస్తులకు త్వరగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపిఎస్ సుష్మిత, ఏఎస్పీ రామచంద్రరావు, సిఐ చైతన్య కృష్ణ, వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో 2700 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు

- ఏవో చక్రధర్

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలో ఇప్పటి వరకు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రంల ద్వారా 2,700 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి చక్రధర్ తెలిపారు. ఈ యాడాది మండలంలో6231 ఎకరాలలో రైతులువరి నాట్లు వేయటం జరిగిందని ఇప్పటికే 4955 ఎకరాల్లో కోత కోయడం జరిగిందని ప్రస్తుతం 400 మెట్రిక్ టన్నులు ధాన్యం రైతులు కల్లాల్లో విక్రయించడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. తుఫాన్ కారణంగా ధాన్యం దెబ్బ తినకుండా వరి కుప్పలుపై టార్పాలిన్ కవి సురక్షితంగా ఉంచాలని, అలానే కోసిన వరి పనలపై మొలకెత్తకుండా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించామని ఏవో చక్రధర్ తెలిపారు.

సామాజిక పోరాట యోధుడు వంగవీటి

కాకినాడ, మేజర్ న్యూస్ : రాష్ట్ర రాజకీయాలలో ప్రముఖ పాత్ర పోషించిన వంగవీటి మోహన రంగా సామాజిక న్యాయానికై నిరంతరం పోరాడిన పోరాటయోధుడు అని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోహన్ రంగా 36వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత వంగా, ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిలేని వారికి భూ పంపిణీ, అట్టడుగు వర్గాల సంక్షేమం తదితర సామాజిక అంశాలపై నిత్యం పోరాడిన గొప్ప వ్యక్తి వంగవీటి మోహన రంగా అని అన్నారు. రంగా తన రాజకీయ పనిలో ఎక్కువ భాగం సామాజిక న్యాయ సమస్యలపై దృష్టి సారించారని అన్నారు. భూ పంపిణీ కోసం నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో 1988 డిసెంబర్ 26న ఆయన హత్యకు గురి అయ్యారని తెలిపారు. పేద ప్రజలకు న్యాయం చేయడంలో ఎన్నడూ వెనకడుగు వేయలేదన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెడతామని అన్నారు. ఈ సందర్భంగా అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ కేరేజ్ ద్వారా 960వ రోజు పేదలకు అన్నదానం, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బత్తుల సూర్య ప్రసాద్, అడపా జగదీష్, కర్రి వీరబాబు, ఫిరోజ్ ఖాసిమ్,టీడీపీ కార్యకర్తలు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ బడ్జెట్ సమావేశం

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండల పరిషత్ 2025-26 బడ్జెట్ సమావేశం ఈ నెల 27వ తేది శుక్రవారం ఉదయం 10.30 గంటలకు పెద్దాపురం మండల పరిషత్ కార్యాల యం నందు ఎంపిపి పెంకే సత్యవతి అధ్యక్షతన నిర్వహించబడునని ఎంపిడిఓ డి.శ్రీలలిత తెలిపారు. ఈ సమావేశంలో మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు హాజరుకానున్నట్లు తెలిపారు.

డిఐజికి స్వాగతం పలికిన డిఎస్‌పి శ్రీహరిరాజు

పెద్దాపురంరూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పోలీస్ సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని గురువారం ఏలూరు రేంజ్ డిఐజి అశోక్ కుమార్, జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్‌తో కలసి వార్షిక తనిఖీలలో భాగంగా సందర్శించి, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దాపురం డిఎస్‌పి డి.శ్రీహరిరాజు, డిఐజి అశోక్ కుమార్‌కు,ఎస్‌పి విక్రాంత్ పాటిల్‌కు పూలబోకేలు అందజేసి,స్వాగతంపలికారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ట్రైనీ ఎస్‌పి, సిఐలు అంకబాబు, కృష్ణ భగవాన్, వై.ఆర్.కె.శ్రీనివాస్, సూర్య అప్పారావు,గీతారామకృష్ణ, చెన్నకేశవ రావు, పెద్దాపురం ఎస్సై వి.మౌనిక, డిఎస్‌పి సిసి కృష్ణ, సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఎక్సైజ్ దాడులలో 35 లీ.లు నాటు సారాయి, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో పెద్దాపురం సర్కిల్ పరిధిలోని గండేపల్లి మండలంలోని నీలాద్రిరావుపేట గ్రామంలో సారాయి రవాణా చేస్తున్న ఒక వ్యక్తి వద్ద నుంచి 30 లీ.సారాయి మరియు ఒక ద్విచక్ర వాహనం స్వాధీనపరచు కోవడం జరిగిందని, ఎక్సైజ్ సిఐ తెలిపారు. అలాగే పెద్దాపురంమండలం, పెద్దాపురం గ్రామంలో సారాయి అమ్ముతున్న ఒక వ్యక్తి వద్ద నుంచి 5లీ. నాటు సారాయి స్వాధీనం చేసుకుని, అరెస్టుచేసి కేసు నమోదు చేసి, ఇద్దరిని రిమాండ్‌కు పంపించినట్లు ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు చిట్టిబాబులు మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

కొవ్వూరు, మేజర్ న్యూస్ : రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం కొవ్వూరు మండలం కుమారదేవం గ్రామంలో ది కుమారదేవం పంపింగ్ స్కీం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు నూతన అధ్యక్షులు గిరిజాల సురేష్,ఉపాధ్యక్షుడిగా యనమదల శివరామకృష్ణ ప్రసాద్, కార్యదర్శిగా గారపాటి వి.వి.సత్యనారాయణ ప్రసాద్, గారపాటి వీరి సత్యనారాయణ ప్రసాద్ ఏడుగురు సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించిందని, రైతు పండించిన పంటను రైస్ మిల్లులకు తరలించడంలో జాప్యం చేస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. కూటమి ప్రభుత్వము రైతు పక్షపాత ప్రభుత్వం అని పండించిన పంటను రైస్ మిల్లులకు తరలించడంతోపాటు రైతుల ఖాతాలో వెంటనే సొమ్ము జమ చేయడం జరిగిందన్నారు. కుమారదేవం పంపింగ్ స్కీం ద్వారా వందల ఎకరాలుకు సాగునీరు అందించడం జరుగుతుందని రైతులు సకాలంలో బకాయిలను చెల్లించి పంపింగ్ స్కీం అభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు. నూతన కార్యవర్గం రైతులకు అండగా ఉంటూ రైతుల సమస్యలను పరిష్కరించడంలో కలసి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్ సురపనేని చిన్ని, కొవ్వూరు మండల పరిషత్ అధ్యక్షులు కాకర్ల నారాయుడు, కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్, కొవ్వూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వట్టికూటి వెంకటేశ్వరరావు, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు, భారతీయ జనతా పార్టీ కొవ్వూరు మండల అధ్యక్షులు పెరుగు పోతురాజు, తెలుగుదేశం పార్టీ తాళ్లపూడి మండల అధ్యక్షుడు నామాన పరమేశ్వరరావు, కెవికె రంగారావు, వరిగేటి కాంతరాజు తదితర ఎన్డీఏ కూటమి రైతులు పాల్గొన్నారు.

2024 సంవత్సరానికి జీ తెలుగు ఘనమైన వీడ్కోలు..

- వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ సరిపోదా శనివారం, ఈ ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు..!

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : వారం వారం సరికొత్త సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ ఆదివారం మరో బ్లాక్‌బస్టర్ మూవీతో వచ్చేస్తోంది. నేచురల్ స్టార్ నాని, ప్రియాంక మోహన్ నటించిన సరిపోదా శనివారం సినిమాతో 2024 సంవత్సరానికి ఘనమైన వీడ్కోలు పలికేందుకు సిద్ధమైంది. ఫ్యామిలీ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ సరిపోదా శనివారం డిసెంబర్ 29 ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో మాత్రమే. తల్లికి ఇచ్చిన మాటకోసం సూర్య (నాని) తన కోపాన్ని వారంలో ఆరు రోజులు అదుపులో ఉంచుకొని శనివారం మాత్రం తనకు అన్యాయం చేసిన వారిపై పగ తీర్చుకుంటాడు. సోకులపాలెంలో జరిగిన ఒక విషాద ఘటన సిఐ దయా (ఎస్.జె.సూర్య పాత్ర)ని సూర్యకి పరిచయం చేస్తుంది. దయాని ఎదుర్కొనేందుకు సూర్యకి పోలీస్ కానిస్టేబుల్ చారులత (ప్రియాంక మోహన్) సహాయపడుతుంది. అసలు దయాపై సూర్య కోపానికి కారణమేంటి? రాజకీయ నాయకుడు కూర్మానందం (మురళీ శర్మ) ఎలా సమస్యల్లో పడతాడు? అసలు చారులత ఎవరు? అనే విషయాలు తెలుసుకోవాలంటే ఈ ఆదివారం జీ తెలుగులో ప్రసారమయ్యే సస్పెన్స్ యాక్షన్ డ్రామా సరిపోదా శనివారం సినిమా చూడాల్సిందే. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో డివివి దానయ్య నిర్మించిన ఈ సినిమాలో నాని, ప్రియాంక మోహన్ హీరోహీరోయిన్లుగా నటించగా ఎస్.జె.సూర్య, మురళీశర్మ, సాయికుమార్, శుభలేఖ సుధాకర్, శివాజీరాజా, అభిరామి, అదితిబాలన్, అజయ్ ఘోష్, విష్ణు ఓయ్, హర్షవర్ధన్, అజయ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. టాలీవుడ్ బ్లాక్ బస్టర్ మూవీ సరిపోదా శనివారం సినిమాతో జీ తెలుగుతో కలిసి ఈ మీరూ ఘనంగా ముగించేయండి..!

ప్రేమ,శాంతి, కరుణకు ప్రతీక క్రిస్మస్ పండుగ

- లిటిల్ ప్లాక్ లుథరన్ చర్చి సిఆర్ వరప్రసాద్ కప్పల
- అత్యంత వైభవంగా క్రీస్తు జన్మ దిన వేడుకలు

రావులపాలెం, మేజర్ న్యూస్ : ప్రేమ, కరుణ, శాంతి, సత్యం, ధర్మం, సహనం, త్యాగ గుణాలను అలవాటు చేసుకుని, సర్వ మానవాళికి మార్గదర్శిగా నిలిచిన కరుణామయుడు యేసు క్రీస్తు అని, సర్వ మానవాళి పాపాలు కడగడానికి తనను తాను తగ్గించుకొని, మానవ రూపేణా జన్మించిన దేవాది దేవుడు క్రీస్తు అని, అందుకే క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రిస్ట్ మాస్ వేడుకను ప్రపంచ వ్యాప్తంగా, కన్నుల పండుగా జరుపుకొంటారని రావులపాలెం లిటిల్ ప్లాక్ లూథరన్ చర్చి రిక్టర్ కప్పల వరప్రసాద్ పేర్కొన్నారు. పాస్టర్ డామియన్ ఇజ్రయాల్ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ యేసు క్రీస్తు అనుసరించి తనను తాను తగ్గించుకొని శాంతి, కరుణ, దయ, ప్రేమ చూపాలని కోరారు. బుధవారం రావులపాలెం మండల వ్యాప్తముగా ఉన్న అన్ని గ్రామాల్లో క్రైస్తవులతోపాటు ప్రజలు మందిరాల్లో అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. లక్ష్మి పోలవరంలోని క్రిస్టమస్ వేడుకల్లో బైబిల్ మిషన్ గవర్నింగ్ బాడీ మెంబెర్ పి.క్రిస్టాఫర్ ముఖ్యతిథిగా పాల్గొని ప్రసంగించారు. తన్ను తాను తగ్గించుకొని నడుచుకొను వారు ధన్యులని అటువలె మీరు నడుచుకోవాలని మానవత్వమేనని ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ శాంతి దూత ఇచ్చిన సందేశం మన అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని, అందరం ఆ యేసు క్రీస్తు పుట్టినరోజుని ఇంత ఘనంగా జరుపుకోవడం సంతోషం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ రెవ. షాలేంరాజ్, దివికుమార్, షారోన్ సుందర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సవాలతో క్రిస్మస్ వేడుకలు

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట, మండలాల్లో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ ప్రజలు అత్యంత ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. యేసుక్రీస్తు జనన వార్తను జ్ఞాపకం చేసుకుంటూ ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ప్రజలు గడిపారు. అలాగే ప్రజలంతా ఆలయాల్లో చేరి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు గడిపి క్రిస్మస్ పాటలు, ఆరాధనలతో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. బీదలకు వస్త్రాలు అందజేసి, ప్రేమవిందులు ఏర్పాటు చేసుకుని ఆనందించారు. సామర్లకోట, పట్టణాల్లో ఉన్న సెంటినరి బాప్టిస్ట్ చర్చి, ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి, లూథరన్ చర్చిల్లో, బైబిల్ మిషన్ చర్చితో పాటు సుమారు 4వందల చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ప్రముఖ దైవజనులు రెవ. డా. బి కిరణ్ కుమార్, డా. ఇమ్మానుయేల్, తదితరులు క్రిస్మస్ సందేశాలను అందజేశారు. ప్రపంచ దేశాల్లో ఉన్న ప్రజలందరికీ ఒకే ఒక్క దేవుడు యేసుక్రీస్తు అని, ఆయన జనన సర్వ మానవాళికి రక్షణ కారకం అన్నారు. మానవునిలో ఉన్న నీలి నీడలు యేసుక్రీస్తు జననంతో తొలగి పోయాయన్నారు. బైబిల్ లో రాసిన ఏ వాక్యం కూడా వ్యర్థం కాదని, అది జీవితాలను ఫలింప జెస్తుందన్నారు. కాగా వేడుకల్లో భాగంగా పలు ఆలయాల్లో బీదలకు వస్త్రాలు అందజేసి సేవా కార్యక్రమాలు చేపట్టారు. అలాగే సాయంత్రం క్రిస్మస్ వేడుకల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో ఆటల పోటీలు నిర్వహించగా వాటిలో క్రైస్తవ ప్రజలు పాల్గొని ఆనందంగా గడిపారు. ఈ వేడుకల్లో ఆయా సంఘాలు, పట్టణాలు, గ్రామాల్లో నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సుపరిపాలనకు ఆద్యులు స్వర్గీయ వాజపేయి శతదినోత్సవం వేడుకలు

సామర్లకోట, మేజర్ న్యూస్ : సుపరిపాలనకు ఆద్యులు స్వర్గీయ వాజపేయి శతదినోత్సవం సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివారం బిజెపి నియోజకవర్గ వర్గ నాయకులు గోరకపూడి చిన్నయ్యాదొర మాట్లాడుతూ భారతదేశానికి ప్రధానిగా పనిచేసే ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో దేశవ్యాప్తంగా పేద వితంతువులు వృద్ధ మహిళలకు ప్రతినెల అంత్య యోజన అన్న యోజన పథకం కింద 35 కేజీల బియ్యాన్ని ఉచితంగా ఇచ్చే పథకాన్ని ప్రవేశ పెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. 1998 మే 11 న పోక్రాన్ లో అణు పరీక్షలు నిర్వహించి ఇతర దేశాలకు యుద్ధ రంగంలో భారతదేశం ఏమి తీసిపోదని ఇతర దేశాలకు సవాల్ విసిరి నిరూపించారని అన్నారు. 1998 లో అణు పరీక్షల అనంతరం అప్పటి ప్రధానమంత్రి వాజపేయి భారతదేశం పూర్తిస్థాయి అన్వస్త్ర దేశంగా ప్రకటించారని చిన్నయ్య దొర గుర్తు చేశారు కొక్కిలిగడ్డ గంగరాజు , రాంబాల వెంకశ్వరరావు , పితాని లీల , బొలిశెట్టి రామకృష్ణ దుర్గా మోహనరావు చెరుకూరి రవికృష్ణ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వరకట్న వేధింపులు పై కేసు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండలంలోని అంకంపాలెం గ్రామానికి చెందిన కాయల సునీత కు 2021లో అదే గ్రామానికి చెందిన కాయలు అనిల్ కుమార్‌తో ప్రేమ వివాహం జరిగింది. 3 సంవత్సరాల వయస్సు గల బాబు కూడా ఉన్నాడు. సునీత గ్రామ సచివాలయంలో వ్యవసాయ సహాయకురాలిగా పనిచేస్తుంది. తన భర్త కరెంట్ వర్క్ చేస్తూ ఉంటాడు. భర్త మద్యానికి బానిసై భార్యను అదనపు కట్నం కోసం వేధించడంతో ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.రాము తెలిపారు.

రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవిపై చేసిన ఆరోపనలు సరి కాదు

- టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : నియోజకవర్గ ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తూ నిశ్వార్థంగా పని చేస్తున్న ఎమ్మెల్యే శిరీషదేవి, ఆమె భర్త తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ భాస్కర్ పై ఎమ్మెల్సీ అనంతఉదయ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి నిరాధార ఆరోపణలు చేయడం సరి కాదని మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన రాజవొమ్మంగి పార్టీ కార్యాలయం నందు స్థానిక పాత్రికేయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే శిరీషదేవి, విజయ భాస్కర్లు తన సొంత కారును అంబులెన్స్ గా మార్చి నిరుపేదలకు తమ సొంత ఖర్చులతో సేవలు అందించడం హర్షించ దగ్గ విషయమన్నారు. అలాంటి వారిపై తప్పుడు ఆరోపణ చేయడం రాజకీయ దిగజారుడు తన మేనన్నారు. గత 5 ఏ